# కర్నూలు | నంద్యాల వార్త

9 జనవరి 2026 శుక్రవారం పేజీలు 4


## చట్టసభల పట్ల విద్యార్థులకు.. అవగాహన అవసరం

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు సీటీ,జనవరి 8 ప్రభాతవార్త :**

దేశంలో అత్యున్నత రాజ్యాంగ సంస్థలైన చట్టసభల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాది రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు ఓట్ చోరీ అంశంపై మాక్ పార్లమెంటును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ చట్ట సభలు అంటే రాజకీయ నాయకులు ఒకరినొకరు అర్చుకునే ప్రాంతం అనే అభిప్రాయము చాలామందిలో ఉందన్నారు. కేవలం చర్చల సమయంలోనే ఆ విధంగా ఉంటుంది తప్ప తర్వాత అందరూ సభ్యులు క్రీడా స్ఫూర్తి కలిగి కలిసిమెలిసి ఉంటామన్నారు. కొన్ని బిల్లులు చట్ట

సభలలో చర్చకు రావని, అవి ఎలా ఆమోదిస్తారని చాలామంది అనుకుంటూ ఉంటారని అది తప్పన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో అన్ని పార్టీలకు చెందిన 35 మంది సభ్యులు ఉంటారని, వారందరూ కలిసి చర్చించిన తర్వాతనే బిల్లును తయారుచేసి పార్లమెంట్ ఆమోదం కొరకు పంపడం జరుగుతుందని టీజీ తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుందని ఆయన తెలిపారు. ఆర్టికల్ 370 వల్ల కాశ్మీర్ భారతదేశంలో ఉన్నప్పటికీ, ఆ ప్రాంతానికి చెందని ఏ భారతీయుడు కూడా అక్కడ స్థలం కొనడానికి అవకాశం ఉండేది కాదన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ అందరి భారతీయులకు సమాన హక్కులు వచ్చాయని తెలిపారు. అలాగే దేశంలో పన్నులు ఇష్టా రీతిలో ఉండేటువంటి వాట న్నిటిని క్రమబద్ధకరించి జీఎస్టీ ని తీసుకురావడమే కాకుండా, దానిని సమర్థవంతంగా అమలు చేస్తున్నటువంటి ఘనత బిజెపికే దక్కుతుందని ఆయన తెలిపారు. దేశంలో ఎంతో గొప్ప వారేనా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు న్యాయాధిపతి కూడా ఒకరిపై ఒకరికి అధికారం ఉన్న, రాజ్యాంగానికి లోబడి ఒకరి నిర్ణయాన్ని మరొకరు అనుసరించాల్సి ఉంటుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ కెవి సుబ్బారెడ్డి,, బిజెపి నాయకురాలు గీత మాధురి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా.. 18వ గేటు బిగింపు..!

- తుంగభద్ర జలాశయం 18వ గేటు అమర్చిన ఇంజనీర్లు
- 10న ఎల్ఎల్సీ కాలువకు నీరు నిలిపివేత
- 20, 27వ గేట్లు త్వరలో బిగింపు

**హోలహర్వి, జనవరి 08, ప్రభాతవార్త;**

ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల రైతులకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయం గేట్లు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత ఏడాది భారీ వరదల కారణంగా తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడం తెలిసిందే. దీంతో తుంగభద్ర జలాశయం గేట్లన్నీ మార్చాలని ఇంజనీయర్లు సూచించడం తో వారి సలహా మేరకు తుంగభద్ర జలాశయం బోర్డు అధికారులు జలాశయానికి కొత్త గేట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. తుంగభద్ర జలాశయం 33 గేట్లు కొత్తగా ఏర్పాటు చేసేందుకు టీబీ డ్యాం బోర్డు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం తుంగభద్ర జలాశయం 18వ గేటు బిగించడం జరిగిందని, అలాగే 20, 27వ పాత గేట్లు తొలగించడం జరిగిందని అధికారులు తెలిపారు. 20, 27 గేట్లను త్వరలోనే బిగిస్తామని చెప్పారు. ప్రస్తుతం 4వ గేటు నుంచి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని డ్యాం అధికారులు తెలిపారు. ఈనెల 10వ తేదీన ఎల్ఎల్సీ కాలువకు నీరు సరఫరా నిలిపివేస్తామని డ్యాం అధికారులు తెలిపారు. తుంగభద్ర జలాశయంలో 33 గేట్లకు గానూ రూ.55 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. కొత్త గేటు నిర్మాణంలో ఎలాంటి నాణ్యత లోపిం చకుండా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. జూన్ నెలాఖరిలోగా తుంగభద్ర జలాశయం గేట్లు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నామని డ్యాం అధికారులు తలెఇపారు.

## అన్నదాత ఇంట.. కాంతి ఇవ్వని.. సంక్రాంతి

**కళతప్పిన.. పల్లె పండుగ**

ఇళ్లలోగేళ్లలో రంగు వల్లులు గొబ్బెమ్మలు రంగురంగు ముగ్గులతో బంధుమిత్రుల కోలాహలాలతో గంగిరెద్దులాటలు హరిదాసుల పాటల తో మూడు రోజులపాటు అత్యంత ఉత్సాహంగా జరిగే పల్లె పండుగ సంక్రాంతి ఈసారి మాత్రం కలతప్పిపోయింది. అన్ని పండుగల కన్నా ఉత్సాహంగా జరుపుకునే పండుగ సంక్రాంతి.. సంవత్సరకాలం కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చి చేతినిండా డబ్బులతో కుటుంబమంతా జరుపుకునే సంక్రాంతి అన్నదాత ఇంట కాంతినింపలేక పోతుందని రైతులు అంటున్నారు.

**ఆదోని విద్యా, డిసెంబర్ 8 , ప్రభాతవార్త**

పల్లె బతుకులు సమస్యలతో.. కొట్టుమిట్టాడుతున్నాయి ఈ పరిస్థితు లకు కారణం పాలకులు..! కేవలం ఆదాయం వచ్చే సేవ పరిశ్రమలకు మాత్రమే పెద్దపీట వేసి వ్యవసాయ రంగాన్ని నానాటికి నిర్లక్ష్యం చేయడమే రైతులకు.. ఈ దుస్థితికి కారణం. వ్యవసాయ రంగంపై ఆధారపడి దాదాపు 62% ప్రజలు జీవనాన్ని కొనసాగిస్తున్నారు రాష్ట్ర జిడిపిలో సుమారు 37% వ్యవసాయ రంగం నుండి వస్తుంది అయితే ఏనాటికానాటికి జోహార్ రంగంపై పెట్టుబడుల భారం రైతుకు తలుకు మించిన భారంగా పరిణమిస్తుంది వారు పెట్టుబడికి మార్కెట్ లో వస్తున్న మద్దతు ధరకు పొంతన లేక వ్యవసాయం గిట్టుబాటు

కావడంలేదని రైతులు ఆపోతున్నారు ఏ పంట వేయాలో ఏ పంటకు డిమాండ్ ఉందో చెప్పాల్సిన అధికా రులు విఫలమవుతున్నారని గత రెండు సంవత్సరాల నుండి ఉల్లి పాయ రైతులకు తాము పెట్టిన పెట్టుబడులకు కూడా ధరలు లభించ డం లేదని రైతులు వపోయారు గత సంవత్సరం మిర్చికి ధరలు లేక పూర్తిగా దివాలా తీసిన తమను ఆదుకునే నాధుడే..

• వివరాలు 2లో

## పెద్దపులుల సంరక్షణలో.. భాగస్వామ్యం కావాలి

: మహాశివరాత్రి శ్రీశైలం వెళ్లే పాదయాత్ర భక్తులకు ఫిబ్రవరి 8నుంచి 16వ తేదీ వరకు అనుమతులు

: ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్లో విడతలవారీగా పెద్ద పులుల లెక్కింపు

: ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో

**ఆత్మకూరు జనవరి 8 ప్రభాతవార్త :**

దేశంలోనే పెద్దపులుల లెక్కింపు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక్కసారి వస్తుందని ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో అన్నారు గురువారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు శ్రీశైలం పాదయాత్రగా అడవి మార్గంలో వెళ్లే భక్తులకు ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అటవీశాఖ అనుమతి ఇస్తుందని శివ భక్తాదులకు తెలిపారు పెద్దపులుల సంరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని వివరించారు ముఖ్యంగా శ్రీశైలం, నాగులూటి, ఆత్మకూరు, రేంజ్ లలో పెద్ద పులుల లెక్కింపు కోసం ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఆల్ ఇండియా జాతీయ పులుల లెక్కింపు సందర్భంగా ఎన్ ఎస్ టి ఆర్ పరిధిలోని ఆత్మకూరు డివిజన్లో విడతలవారీగా పులుల గణంకాలు లెక్కింపు కొనసాగుతుందని వివరించారు అడవి మార్గంలో శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం పాదయాత్రగా తరలి వెళ్లే భక్తాదులు అడవి నిబంధనలు పాటించాలన్నారు ప్లాస్టిక్ నివారణ చేపట్టే విధంగా శివ భక్తులు అవగాహన కల్పించుకోవాలని అటవీ శాఖ అధికారులు మీడియా సమక్షంలో తెలియజేశారు అడవికి నిప్పు పెట్టకుండా అగ్గిపెట్టెలు మత్తు పదార్థాలైన వస్తువులను వెంట తీసుకొని వెళ్తే అటవీ హక్కుల చట్టం కింద కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు పాదయాత్రీకులకు అడవి మార్గంలో అన్నదాన శిబిరాలు. మంచినీటి వసతులు.. పర్యావరణం. వన్య ప్రాణుల సంరక్షణపై అటవీ శాఖ అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ఉందని తెలిపారు నల్లమల్ల అటవీ ప్రాంతంలో పెద్దపులుల గణంకాలను దృష్టిలో ఉంచుకొని శివ భక్తులు పాదయాత్రికులు, ప్రజలు, నిశబ్దంతో అడవిలో పాదయాత్రగా తరలి వెళ్లి పాదయాత్రికులు అటవీశాఖ అధికారులకు సహకరించే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు అడవిలో పాదయాత్రగా వెళ్లే సమయంలో ప్రజలు పెద్దపులుల సంరక్షణలో భాగస్వామ్యం కావాలని మీడియా సమక్షంలో తెలియజేశారు

## రైతుకు భరోసా కల్పించేందుకే.. రాజముద్రతో కొత్త పుస్తకాలు

**- ఎం.పి.డాక్టర్. బైరెడ్డి శబరి**

**మిడుతూరు,జనవరి 8,ప్రభాతవార్త:**

రైతులకు తమ భూమిపై భరోసా కల్పించేందుకే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఎం.పి. పాల్గొని రైతులకు పుస్తకాలను ఎం.పి. పంపిణి చేశారు. అనంతరం ఎం.పి. మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వ హాయాం లో జగన్ పోటోల పిచ్చితో రైతులను ఆగం

చేసి రెవిన్యూ వ్యవస్థను భ్రష్టుపటించారని ఆమె విమర్శించారు. సి.ఎం.చంద్రబాబు రెవిన్యూ వ్యవస్థను ప్రక్షాళన బాట పట్టించి రాజముద్రణతో కొత్త పట్టాదారు పాసుపుస్తకా లను అంధిస్తున్నారని, ఏడాదిలోనే రెవిన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సి.ఎం.నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. నంద్యాల జిల్లాలో 51,017 రాజముద్రణతో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలు ప్రభుత్వం పంపిణి చేసిందన్నారు. రాజముద్రణతో పాటు క్యూఆర్ కోడ్ తో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతో ఇవ్వడం జరిగిందని ఎం.పి.తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల తహసిల్దార్ శ్రీనువాసులు, వి..ఆర్.ఓ. ప్రసాదరావు, డిప్యూటి ఎం.పి.డి.ఓ. సురేష్, టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటిసి నాగేశ్వరరావు, భగీరథరెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి,. కోనేటమ్మపల్లె రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

## జంట హత్య కేసులో 12మంది అరెస్ట్.. రిమాండ్

**: పరారిలో 8మంది.**

**ఎమ్మిగనూరు. జనవరి 08 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు మండల పరధిలోని ్నకదనాతి గ్రామంలో జరిగిన జంట హత్య కేసు లో 12మందిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు, పరారిలో ఉన్న 8మంది కూడా త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ మ్రిరివాడ భార్గవి తెలిపారు. గురువారం స్థానిక డీఎస్పీ కార్యలయం నందు విలేకర్ల సమావేశాని ఎర్పాటు చేశారు, ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సోమవారం జరిగిన జంట హత్య కేసులు జరిగిన విషయం అందరికి తెలిసిన విషయం విధితమే అయితే గత రెండు సంవత్సరాల క్రితం మంచినీటి కొరకు జరిగిన సంఘటన విషాదంలో బోయరవి, నరసింహులును కొట్టి చంపి రెండు సంవత్సరాలుగా రిమాండ్లో ఉన్న వీరు రావడం జరిగింది, 2025 లో దసరా పండుగ సందర్భంగా ఊరిలోకి రావడంతో దాయదులు పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని వారు ఉన్న సంఘటనలను ప్రత్యేక దృష్టి పెట్టి వారు దాదాపు 20 మంది వారిపై మరునాయిదాలతో దాడి చేయగా ఒకరిని ఇంట్లో మరొకరుని పొలంలో హత్య చేయడం జరిగింది వీరితోపాటు ముగ్గురుని కూడా తీవ్ర గాయాలు పాలు చేశారు పరారీలో ఉన్న వీరిని వెంకటగిరి గ్రామ సమీపంలో ఉన్న ఇటుకల బట్టి పరిసరాల నందు ఉన్న వీరిని పోలీసులు గమనించి వారిని పట్టుకోని వారి దగ్గర ఉన్న మరునాయిదాయలతో ట్రాక్టర్, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారిలో సీతా

రాముడు, రాముడు, వెంకటేష్, కేశవ్, నరసింహులు, శంకరన్న, శ్రీహరి, విష్ణు వర్ధన్, హరిబాబు, అశోక్, మల్లేష్, అంజనప్ప లును అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుంద న్నారు. మిగతా వారిని కూడా పట్టుకొంటా మన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చిరంజీవి, ఎస్సై శ్రీనివాసులు. హెడ్ కానిస్టేబుల్ లో విక్టరీ బాబు చంద్ర, రూరల్ పోలీస్ సిబ్బంది తో వారిని పట్టుకోవడంతో వారిని అభినందించారు.

## వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో నంద్యాల జిల్లా ముందుండాలి

**- ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు చైర్మన్ లంకా దినకర్**

**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః**

స్వర్ణాంధ్ర విజన్2047 లక్ష్యాల సాధనకు ప్రతిశాఖ సమన్వయంతో పనిచేయాలని ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని విడియోకాన్ఫరెన్స్ హాల్లో వికసిత్ భారత్ - స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంపై జిల్లా కలెక్టర్ రాజకు మారితో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. వీబీ-జీ రామ్ జీ, వైద్య ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, అమృత్ 1.0 అండ్ 2.0 పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అములపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు ప్రతిశాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాల్లో స్పష్టమైన ఫలితాలు రావాలన్నారు. 2019-24 మధ్య ఉపాధి హామి పథకంలో మెటీరియల్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని లేబర్ వేతనాలు 100శాతం వినియోగించినట్లు చూపడంలో అనుమానాలున్నాయన్నారు. కేవైసీ తరువాత తగ్గిన లబ్దిదారులపై స్పష్టత తీసుకురావాలన్నారు. అవకతవకలను అరికట్టి నిజమైన కూలీలకు న్యాయం చేయాలన్నారు. వైద్య ఆరోగ్యరంగంపై మాట్లాడుతూ జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని తెలిపారు. ఈసంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్య 21,481 మంది శిశువులు జన్మించారు. జననీ సురక్షా యోజన, సుఖీభవ ద్వారా 3,125 మంది గర్భిణీలకు రూ.29.03 లక్షలు, జననీ శిశురక్ష కార్యక్రమం కింద రూ.18.55 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం కింద జిల్లాలో 2.49 లక్షల మంది విద్యార్థులకు రూ.325 అందిస్తున్నారని తెలిపారు. సురక్షిత తాగునీరు స్వర్ణాంధ్ర సాధనలో కీలకమని పేర్కొంటూ నంద్యాల మున్సిపాలిటి పరిధిలో అమృత్ 1.0 పనులు పూర్తికానున్నాయని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అమృత్ 2.0 ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు అదేశించామన్నారు. పీఎం సూర్యఘర్ పథ కంలో వేగం పెంచాలని సూచించారు.

## ప్రత్యర్థుల రాజకీయ ఎత్తుగడలను.. తిప్పి కొట్టడమే లక్ష్యం..!

: చెప్పుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోకండి..

: రాజకీయంలో అధికారం ప్రతిపక్షం ఏకమైనా నన్ను ఏమి చేసుకోలేరు.

: సంక్షేమం అభివృద్ధి ప్రజల శ్రేయస్సు కోసమే పాటు పడతాం..

: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి..

**ఆత్మకూరు జనవరి 8 ప్రభాతవార్త :**

శ్రీశైలం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడమే తమ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో శ్రీశైలం నియోజ కవర్గం ప్రజలకు అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాల కోసం వైద్య ఖర్చులు పెట్టుకునే సోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ ఆర్థిక నిధి కింద కోట్లాది రూపాయలను అందించిన చరిత్ర బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని కొనియాడారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గం లో తాజా రాజకీయాల పరిణామాల దృశ్య ప్రజలను మభ్యపెడుతూ రాజకీయ ప్రత్యర్థులు ఎదురుకునే దమ్ము లేక నాపై మహిళలను రెచ్చగొట్టే విధంగా రాజకీయాలు కొనసాగిస్తు న్నారని విమర్శించారు. శ్రీశైలం నియోజకవర్గం లో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి సంక్షేమం ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం

పాటుపడే కుటుంబం బుడ్డా కుటుంబమే అని తెలియజేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఓ మహిళను రెచ్చగొట్టి నాపై తప్పుడు ఆరోపణలు చేయాలని చూసిన మహిళకు అర్థమయ్యే విధంగా సర్ది చెప్పడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలు రాజకీయ స్వలాభాల కోసం అమాయకమైన ప్రజలను మభ్యపెడుతూ నీచమైన రాజకీయాలను చేసే చరిత్ర పార్టీ నేతలకే ఉందని వివరించారు వివరించారు. శ్రీశైలం,మహానంది, బండి ఆత్మకూరు, వెలుగోడు మండలాలకు చెందిన ప్రజలకు ఎల్లవేళలా ఆ సేవలు అందిస్తూనే ఉంటానని తెలియజేశారు. ప్రజలను ఏరవేస్తూ ప్రత్యర్థులు రాజకీయాలు చేయాలని చూస్తే సహించే పరిస్థితి లేదని అన్నారు. నా పై ఎన్ని ఆరోపణలు చేసిన నేను ప్రజా సేవ కోసమే రాజకీయం చేస్తున్న తప్ప దమ్ము ధైర్యం లేని రాజకీయ దద్దమ్మలు దొంగ దెబ్బ తీస్తే శక్తి సామర్థ్యాలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి దగ్గర ఉన్నాయని రాజకీయ ప్రత్యర్థులకు ఘాటుగా హెచ్చరించారు. త్వరలో నాపై కుట్రలు పడి తప్పుడు రాజకీయాలు చేస్తున్న ప్రత్యర్థులకు సరైన గుణపాఠం చెబుతాం

## ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా.. విద్యార్థులను తీర్చిదిదాలి

**- కోసిగి కెజిబివి బాలికల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన డిఇవో..**

**కోసిగి, జనవరి 8, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా పదో తరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళికను ఉపాధ్యాయులు దగ్గరఉండి వారికి బోధన విషయాలను సూచించాలని, ముఖ్యంగా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా విద్యార్థులను టీచర్లుతీర్చి దిద్దాల్సి ఉంటుందని దీంతో ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ సూచించారు.. గురువారంఆయన కోసిగి మండలంలోని పలు జెడ్పి పాఠశాలలను తనిఖీ చేపట్టారు..ముందుగా బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పాఠ్యాంశాలను పరిశీలించారు..ఉదయం ఒక గంట, సాయంత్రం మరో గంట విద్యార్థులు స్టడీ అవర్లో పాల్గొనాలనిపలు సూచనలు చేసారు.. అనంతరం కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయం(కెజిబివి) పాఠశాలను సందర్శించారు.. వీరితో పాటుమండల విద్యాధికారి-1 బాలయ్య, విద్యాధికారి-2 శ్రీనివాసులు ఉన్నారు.. ఈ సందర్భంగా డీఈవో సుధాకర్ కస్తూరీబా పాఠశాలలోకలయ తిరిగారు.. అనంతరం స్టడీ అవర్లో చదువుకుంటున్న బాలికలతో మాట్లాడారు..పాఠ్యాంశాలు ఎలా జరిగాయని, ఎంత మందిటీచర్లు సిలబస్ పూర్తి చేసారని అడిగారు.. అన్ని సబ్జెక్టులు పూర్తి అయ్యాయని చెప్పడంతో కాస్తా సంతృప్తి చెందారు.. అలాగే అక్కడే ఉన్న నెట్ బోధనకు సంబందించి బాలికలను పాఠాలు చెప్పారు..ట్యాబ్లు ఎలా ఉపయోగించుకోవాలో నేర్పించారు..చదువుపట్ల ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు..స్టోర్ రూంలోకి వెళ్లి అక్కడి స్టాక్ను పరిశీలించి స్టాక్రిజిస్టర్ల నుతనిఖీ చేసారు.. ఉపాధ్యాయుల హాజరు పట్టీలను, పిల్లల హాజరు పట్టీలను దగ్గరుండి పరిశీలించారు..పిల్లలకు భోజనం విషయంలోఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ షబానా అజ్మీన్కు సూచించారు..ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యా యురాలు పరిమళ దేవి, బాలుర పాఠశాల హెచ్ఎం. శ్రీనివాసులు, ఎంఆర్సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## పోక్సోకేసులో ముద్దాయికి.. 20 సంవత్సరాలు జైలుశిక్ష..!

**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః**

పోక్సో కేసులో ముద్దాయి పటాన్ రహ్మతుల్లా ఖాన్ (తండ్రి లేట్ పటాన్ హుస్సేన్ ఖాన్)కు 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్షరూపాయలు జరిమాన విధించినట్లు కర్నూలు జిల్లా పోక్స్ కోర్టు జడ్జి పేర్కొన్నారు. ఈసందర్భంగా వాదనలు వినిపించిన స్పెషల్ పిపి శ్రీనివాసులు వివరాలు వెల్లడించారు. 02-11-2020న పాణ్యం పరిధిలోని ఫిర్యాది కూతురిని నిందితుడైన పటాన్ రహ్మతుల్లా ఖాన్ నంద్యాల పట్టణం అనునతడు ఫిర్యాదిదారు ఇంటికి తరచుగా వచ్చి వెళ్తూ ఫిర్యాధి కుమార్తె అయిన 16సంవత్సరాల మైనర్ బాలికను మోసం చేసి ప్రలోభపెట్టి ఆమెతో శారీరక సంబంధాలు కలిగి గర్భవతి అయిన విషయం తెలిసిన తరువాత నిందితుడు ఆమెను మోటార్ సైకిల్పై..

• వివరాలు 2లో

# విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

– ఎం.పి. డాక్టర్. బైరెడ్డి శబరి

**నందికొట్కూరు,జనవరి 8,ప్రభాతవార్త:** ఎంతో భవిష్యత్తు ఉన్న మీ జీవితాలను నాశనం చేసే డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. గురువారం స్తానిక శ్రీలక్ష్మి వేంకటేశ్వర కళ్యాణ మండపంలో ఎపి.వి.ఎస్. ఎన్ టైమ్స్ ఆధ్వర్యంలో లీవ్ డ్రగ్స్..సేవ్ లైఫ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణ కొరకు ఎం.పి.విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎం.పి. మాట్లాడుతు యువత చెడు మార్గంలో పయనిస్తే మీతో పాటు కుటుంబాలు సైతం




తీవ్రంగా నష్టపోతాయని, దీంతో సమాజంలో గౌరవం పోతుందని, కావున గౌరవంగా నిలిచి జీవించే విధంగా యువత పోటీ పడాలని, డ్రగ్స్ మాదకద్రవ్యాల నివారణకు యువత నడుము బిగించాలని ఎం.పి.పిలుపు నిచ్చారు. పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలను, చట్టాల గురించి వివరించి తమ భవిషత్ దృష్ట్యా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్. టైమ్స్ అధినేత షేక్ నిజామ్ మాట్లాడుతు మా వంతుగా సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి అవగాహాన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి.వి.ఎస్.రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నాగరాజు, టిడిపి నాయకులు రఘురామిరెడ్డి, ఎన్.ఎం.జె.అబ్దుల్లా, కౌన్సిలర్ చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# బాలబాలికలకు దంతవైద్యపరీక్షలు

– వైద్యాధికారి అనుపమ

**రుద్రవరం, జనవరి 8, ప్రభాతవార్తః** మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం రాష్ట్రీయ బాల ఆరోగ్యకార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుకుంటున్న బాల బాలికలకు దంత వైద్యులు అనుపమ దంతవైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో సర్వసాధారణంగా దంత దావనం సరిగా చేయకపోవడం పిల్లలు ఆహారం తిన్నతరువాత నోరు పుక్కిలించుకోకపోవడం, నిద్రించే ముందు తీపి పదార్థాలు ఎక్కువగా తినడం ద్వారా వాటిలో కొంతభాగం పండ్ల సందుల్లో ఇరుక్కువడం చేత అక్కడ బ్యాక్టీరియి వృద్దిచెంది పండ్లు పుచ్చిపోవడానికి అస్కారం ఉందన్నారు. తీపీ పదార్థాలతో పాటు అతి చల్లని, అతి పులుపు పదార్థాలకు దూరంగా ఉంటే పళ్ళను పదికాలల పాటు పదిలంగా ఉంచుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక వైద్యకేం ద్రం వైద్యాధికారి అమర్నాథ్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

**బండిఆత్మకూరు, జనవరి 8, ప్రభాతవార్తః**

బండిఆత్మకూరు మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని సీడీపీవో కోటేశ్వరమ్మ అన్నారు. ఈమేరకు ఆమె చిన్నదేవులాపురం, నారాయణాపురం, సంతజూటూరు, బరకల కాలనీ, నారపురెడ్డి కుంట చెంచుగూడెంలో అంగన్‌వాడీ కేంద్రాలను అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యతో హాజరుశాతం పెంచాలన్నారు. వంటగది పరిశుభ్రత, పిల్లలకు మెనుప్రకారం భోజనం అందించాలన్నారు. అదేవిధంగా గర్భిణిస్త్రీలు మరియ బాలింతలకు అందిస్తున్న పోషకహార విషయంలో ఆలసత్వం వద్దన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులను మన పిల్లలుగా భావించి ఆటపాటలతో విద్యను బోధించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించకపోయినా శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం

**కర్నూలు విద్య, జనవరి 8, ప్రభాతవార్తః** ఎందరో మహానుభావులు అందరికి వందనములు ఎలా నీ దయరాదూ కనుగొంటిని శ్రీరాముని, నేడు ఆడుకోండి గలదే రామయ్య మాట..ఇది నీకు మేలు కాదురా శ్రీరామ..వంటి ఎన్నో భక్తిగీతాలను ఆలపించి సంగీత విద్వకు ఆది గురువుగా పేరుగాంచిన శ్రీసద్గురు త్యాగరాజ స్వామివారి ఆరాధనా మహోత్సవాల సందర్భంగా సీతారామాలయం హరిశ్చంద్ర శరీన్ నగర్‌లో గురువారం నాయి బ్రహ్మణ సమాజంలోని వాయిద్య సంగీత కళాకారులు అత్యంత వైభవంగా నాదస్వర కచేరి నాదస్వరంలో వాయించి దాదిపోగు తిరుపాల్ సహకారంతో చిల్కూరు ప్రతాప్ భక్తిప్రపత్తులతో తయారు చేయించిన శ్రీత్యాగరాజ స్వామివారి కాంస్య ఉత్సవ విగ్రహం ముందు నివాళ్లు అర్పించారు. స్వామివారికి మహాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకార సేవ, శ్రీసద్గురు త్యాగరాజస్వామివారికి నూతన వస్త్రాలంకరణ వంటి సేవలు ఆలయ ప్రధాన అర్చకులు మాళిగి భానుప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. జంపాల రమేష్, చుక్కల శంకర్ తదితరులు మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కర్నాటక సంగీత త్రిమూర్తులలో ఒకరు శ్రీరామునిపై అపారమైన భక్తితో వేలాది భక్తి కీర్తనలను రచించారు. ఈకార్యక్రమంలో నూతనంగా నేర్చుకుంటున్న వెంకటసాయి, లక్ష్మీ, రోహిత్, కేశవ కార్తీక్, జానకిరామ్, మనోజ్ కుమార్, రాకేష్, రేవంత్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**బండిఆత్మకూరు, జనవరి 8, ప్రభాతవార్తః**

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల కేంద్రమైన బండ ఆత్మకూరులోని భవష్యత పాఠశాలలో కరస్పాండెంట్ వరప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి యశోద పాల్గొన్నారు. పాఠశాల లో ముగ్గుల పోటీలు, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గులపోటీల్లో మహిళలు అధికసంఖ్యలో పాల్గొనడం విశేషం. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కరస్పాండెంట్ వరప్రసాద్‌రెడ్డి, విద్యాశాఖాధికారి యశోద చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయగోపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో రక్త పరీక్షలు

**నందికొట్కూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ కన్వీనర్ డాక్టర్.బి. సరళాదేవి ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం డిగ్రీ చదవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రక్త గ్రూపు పరీక్షలు న్విహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎఫ్.ఏసి. ప్రిన్సిపాల్ కె.రంగముని ప్రారంభించారు. ఆర .త్.సి.సభ్యులు ఎన్.రామకృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొన సాగుతున్న సహకార సంఘం ఉద్యోగుల దీక్షలు

**పత్తికొండ, జనవరి 8,ప్రభాతవార్త:** తమ న్యాయసమ్మతమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని కోరుతు సహాకర సంఘం ఉద్యోగుల రిలే దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. స్తానిక కేడిడిసి బ్యాంక్ వద్ద చేపట్టిన దీక్షలో ఉద్యోగులు మాట్లాడుతు ఎంతో కాలంగా జీవో నెం. 36ను పూర్తిగా అమలు చేయాలని, ఉద్యోగ విరమణ కాలాన్ని 62 ఏళ్ళకు పెంచాలని, 2019 అనంతరం సహాకార సంఘంలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని, పి.ఏ.సి.ఎస్‌ల ద్వారా కాకుండా డిసిసిబిల ద్వారా రైతులకు డైరెక్టుగా ఋణలు ఇస్తున్నారని దీంతో పిఏసిఎస్‌లు నిర్వీర్యం అయిపోతున్నాయని వారు ఆంధోళన వ్యక్తం చేశారు. ఈ కార క్రమంలో సహాకార సంఘం యూనియన్ నాయకులు రహంతులా , గిడ్డయ్య నాయుడు, మల్లికార్జున, ఏసుప్రభుక్త, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

# బీజేపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా చంద్రహాస్‌రెడ్డి

**తుగ్గలి,జనవరి 8,ప్రభాతవార్త:** జీజేపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా తుగ్గలి మండలం బొల్లవాని పల్లె గ్రామానికి చెందిన కొత్తకాపు చంద్రహాసన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ కమిటీని జీజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బసవాజు ఆలూరులో ప్రకటించినట్లు గా ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతాంగ సమస్యల మీద నిత్యం పోరాటం చేయడానికి బీజేపి కిసాన్ మోర్చా ముందుంటుందన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తామనా న్నారు. పదవి ఇచ్చనందుకు రాష్ట్ర జిల్లా కమిటీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి గారు.. మున్సిపల్ కాంట్రాక్టర్‌ల బకాయిలు చెల్లిస్తే పండుగ చేసుకుంటాం

**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు మున్సిపల్ కాంట్రాక్టర్‌ల సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. కాంట్రాక్టర్ల బకాయిలు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యమని అవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సప్ కా అదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు మున్సిపాల్టిల్లో పనిచేసిన కాంట్రాక్టర్లు బకాయిలపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మున్సిపల్ కాం ట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, సందిప్‌నాయుడు, రఘునాథ్‌నాయుడు, రాజారెడ్డి, సత్యనారాయణ, నాగరాజు, వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటిలో పనిచేసిన అందరు కాంట్రాక్టర్లు 2019 నుంచి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో చేసిన పనులు దాదాపు రూ.35 కోట్ల వరకు పనులు చేశామని ఇంత వరకు ఒక్కపైసా కూడ చెల్లించదేని అప్పులు చేసి పనులు చేశామని వడ్డీలు కట్టలేకపోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. గతంలో చేసిన పనులు సిఎఫ్ఎంఎస్‌లో నమోదుచేశారని ప్రస్తుత ప్రభుత్వం వాటిని క్యాన్సిల్ చేసి నిధి పోర్టల్‌లో ఎక్కించాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్నా నిధి పోర్టల్‌లో అధికారులు ఎక్కించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 2017, 2018లో ఎస్సీ, ఎస్టీ సంబంధించిన బిల్లులు జనరల్ ఫండ్‌లో నుంచి చెల్లించాలని ప్రభుత్వం అదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు ముక్కుపిండి పన్ను వసూలు చేస్తున్నారు కానీ ఆ డబ్బులు ఎక్కడికిపోతున్నాయి అనేది మాత్రం గోప్యం, సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నచందంగా డబ్బులు కాంట్రాక్టర్లవి గొప్పలు మాత్రం రాజకీయ నాయకులు అడిదిచేశాం ఇదిచేశాం అని చెప్పుకొని కాంట్రాక్టర్ల జీవితాలు నాశనం చేశారు.

# ప్రతిరైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**కొత్తపల్లె, జనవరి 8, ప్రభాతవార్తః** ప్రతిరైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని మండల వ్యవసాయశాఖ అధికారి అమీరున్నిసా బేగం గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రబీలో వేసిన పంటలకు పంట నమోదుచేయించుకోవాలన్నారు. రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని 11 అంకెలతో కూడిన రైతు విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. భవిష్యత్తులో రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉన్న రైతులకు మాత్రమే వ్యవసాయశాఖ ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మరియు ఇతర సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# దొంగలు దొరికారు

**బండిఆత్మకూరు, జనవరి 8, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలో ఇటీవల చాల గ్రామాల్లో రైతుల మోటార్‌లు, తీగలు మరియు ట్రాక్టర్ల బ్యాటరీల దొంగతనాలు బాగ పెరిగాయి. కొంతమంది రైతులు మోటార్‌లు తీగలు పొగొట్టుకుని ఎవరికి చెప్పుకోలేక తమపైర్లను కాపాడుకోవడానికి వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే మండల పరిధిలోని చిన్నదేవులాపురంలో రామయ్య, ఖాజా వుశేన్‌లకు చెందిన ట్రాక్టర్ల బ్యాటరీలు దొంగలించబడ్డాయి. ఈవిషయంపై ట్రాక్టర్ యజమానులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ జగన్‌మోహన్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించి గురువారం వెలుగోడు మండలం మాదవరం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, శ్రీను అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారి వద్ద నుండి సుమారు రూ.13వేల విలువగల బ్యాటరీలు, దొంగతనానికి వాడిన ఆటోను సీజ్‌చేసి ఇరువురి నిందితులను రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు.

# ఎస్సీల భూములు అక్రమంగా ఆక్రమణ..

**మద్దికెర, జనవరి 08, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలోని ఎస్సీ భూములను అన్యాయంగా అక్రమంగా పెత్తందారుడిగా ఫోజులిస్తూ నకిలీ సర్టిఫికెట్‌తో ఏకంగా ఎస్సీ భూములను కొట్టేశారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో కూడా భూ ఆక్రమణలు జరుగుతున్నాయి. ఏకంగా 41 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని బాధితురాలు తపెట్ట లక్ష్మిదేవి ఆరోపించారు. గురువారం బాధితురాలు తప్పెట లక్ష్మిదేవి మాట్లాడుతూ తన సమస్యను తహసీల్దార్ గుండాలనాయక్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. వారంలోపు ఆర్ఓఆర్ రిపోర్టును తెలియజేస్తామని తహసీల్దార్ చెప్పాడని ఆమె తెలిపారు. మండలకేంద్రమైన మద్దికెరలోని యటగారి బాలరంగయ్య సర్వే నంబర్ 415-413 గల సర్వే నంబర్‌లలో గతంలో ఉన్న వీఆర్వోతో నకిలీ సర్టిఫికెట్‌లను సృష్టించుకుని ఎస్సీల భూమిని అక్రమంగా రీ సర్వేలో చూపించుకుని అధికారులతో ఎక్కించుకోవడం ఎంతవరకు సమంజసమని బాధితురాలు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ న్యాయం జరగని పక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎస్సీ కుల సంఘాలతో పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె పేర్కొన్నారు.

# ఏపీ ఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలను కలిసిన నందికొట్కూరు నాయకులు

**నందికొట్కూరు,జనవరి 8,ప్రభాతవార్త:** ఏపీ ఎన్జీఓస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపాటి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, సహాయ అధ్యక్షులు దస్తగిరిరెడ్డి లను నందికొట్కూరు తాలుకా అధ్యక్షుడు ఏ.రాముడు, కార్యదర్శి ఎన్.సత్యనారాయణ విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారు నాయకులతో మాట్లాడుతు ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు పెన్షనర్లకు రావలసిన నాలుగు డిఏ లు అలాగే 2022 సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ ఏపిజియల్‌ఏలో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కారించే దిశగా ప్రభుత్వంతో చర్చించాలని అలాగే పిఆర్సీపై ప్రకటన చేయించి ఐఆర్ ఇప్పించాలని రాష్ట్ర సంఘానికి వారు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయులకు ఆదర్శం అమీనా పర్వీన్

**పత్తికొండ,జనవరి 8,ప్రభాతవార్త:** ఉపాధ్యాయురాలు అమీనా పర్వీన్ ఉపాధ్యాయులకు ఆదర్శం అని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్,ఎం,కె.శ్రీదేవి అన్నారు. పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంభ ఆధ్వర్యంలో గురువారం దక్షిణ భారత ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న హిందీ పండిట్ ఏ.ఎల్. అమీనా పర్వీన్ ను ఘనంగా సన్మానించారు. ఈ నెల 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సంధర్భంగా విజయవాడలో అవార్డు అందుకున్నారు. వక్తలు మాట్లాడుతు మారుమూల ప్రాంతమైన హాత్తిబెలగల్ పాఠశాలకు హిందీ మద్రాస్ పరీక్షలకు సెంటర్ తెచ్చిన ఘనత అమీనా పర్వీన్ కే దక్కుతుందన్నారు. ఆమెను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబరు నేరగాళ్లతోఅప్రమత్తంగా ఉండండి

**కోలకుంట్ల, జనవరి 8,ప్రభాతవార్త :** మీ బ్యాంకు ఖాతాలో 1000వేస్తే రూ 10000 జమ అవుతుందనే అపద్ద విషయాలు నిమ్మిమోస పోవద్దని అలాంటి వాటినే సైబరు నేరమని అంటారని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. గురువారముకోవెలకుంట్లమండలంలోని సొదరదిన్నె గ్రామంలో సైబరునేరాల గురించి ప్రజలకు అవగాహణ కల్పించారు.

# అన్నదాత ఇంట.. కాంతి ఇవ్వని.. సంక్రాంతి..!

(మొదటి పేజీ తరువాయి ) : కరువయ్యాడని దీంతో ఈ సంవత్సరం అత్యల్ప స్థాయిలో మిరపను సాగుచేసి నట్లు గత సంవత్సరం మిరప క్వింటాలకు ఐదారు వేలకు మించి ధర పలకలేదని దీంతో మిరపను చేయలేదని అయితే ఈ సంవత్సరం 30 వేల నుండి 60 వేల వరకు ధర పలుకుతుండడంతో దిక్కు చూస్తుంది తాము ఉన్నామని రైతుల అన్నారు కర్నూల్ జిల్లాలో వరసగా మూడు సంవత్సరాల నుండి ఉల్లి సాగు చేస్తున్న రైతులకు మూడు నాలుగు వందలు రూపాయలకు క్వింటాలు ధర పలుకుతుండడంతో రాము తీవ్రంగా నష్టపోయామని తెలిపారు ఇటీవల కర్నూలు జిల్లాకు మాత్రమే ఉల్లి రైత్యుల అరకొర పరిహారం అందించే ఉమ్మడి కర్నూలు జిల్లా అంతా బుల్లి సాగు చేస్తున్న నంద్యాల జిల్లాకు మాత్రం పరిహారం అందలేదని రైతులు వాపోతున్నారు అలాగే వాణిజ్య పంటలైన పత్తి వేరుశనగకు ధరలు స్థిరత్వం లేకపోవడంతో అక్టోబర్ కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా పంట నష్టం జరిగిందని రైతులు కోపోతున్నారు ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో కొన్ని మండలాల్లో తుంగభద్ర ఎల్ఎల్సీ కెనాల్ ద్వారా వరి సాగు చేస్తురు గత సంవత్సరం అక్టోబర్ నవంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు వరి పంట సగానికి పైగా దిగుబడి తగ్గి ర నష్టాలకు గురయ్యమని రబి సీజన్లోనైనా వరి సాగు చేసే కొంత నష్టాన్ని పూరించుకోవాలనుకున్న తుంగభద్ర డ్యామ్ క్రషర్ గేట్లు మరమ్మత్తుల వల్ల ఈ రబి సీజన్ కు నీరు బంద్ చేయడంతో ఈ ప్రాంత రైతులకు పరిస్థితి అమ్మ గోచరంగా తయారైంది బోర్లు చిన్న చిన్న నీటి కుంటలు ద్వారా పంటలు వేసుకున్న అవి చేతికి వస్తాయో రావోనని అయోమయ పరిస్థితి ఇదిలా ఉండగా గోరుచుట్టుపై రోకలి పోటు లాగా కేంద్ర ప్రభుత్వం రసాయనకే రూములపై ఈ సీజన్ నుండి బస్తాకు 100 నుండి 500 రూపాయలు వరకు ధరను పెంచి కాంప్లెక్స్ ఎరువుల పై సబ్సిడీని తగ్గించడంతో మన రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం వలె రైతులకు పంటల బీమా చెల్లించి ఉంటే గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరదలకు రైతులకు పంట నష్టపరిహారం అంది కొంతలో కొంతైనా ఊరట లభించేది అప్పులు చేసి వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడులు తిరిగిరాక రైతు అప్పులు వడ్డీలు పెరిగిపోయి కుదేలవుతున్నాడు ఈ పరిస్థితుల్లో పిల్లల చదువులకు ఫీజు రీ యింబర్స్మెంట్ లాంటివి పథకాలు ఈ ప్రభుత్వం కొనసాగించే లేకపోవడం అలాగే ఏదైనా పెద్ద జబ్బులు వస్తే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు కూడా అరకురా నిధులు కేటాయించడంతో ఆసుపత్రిలో పట్టించుకునే వారే కరువయ్యారని చేతిలో పిల్లిగువ్వలేక చావు తప్ప మరో మార్గం లేదని తెలిపారు అప్పులు చదువుల ఫీజులు అనారోగ్య సమస్యల ఇలాంటి అత్యవసరాలకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఉంటే పండుగను ఎలా చేసుకోవాలి అని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు వ్యవసాయ కూలీల పరిస్థితి మరీ దారుణంగా తయారయింది రైతు పొలాల్లో పనులు లేక రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే వలసలు ప్రారంభమయ్యాయి పశ్చిమ ప్రాంతమైన డివిజన్లో హాలహరివి హు ల గుంద కౌతాళం ఆదోని మంత్రాల యం పెద్ద కడుబూరు ఎమ్మిగనూరు తదితర మండలాల్లో నిలదీయకణాల్లో ఈ రబీ సీజన్లో ఈపాటికి వరి నాట్లు మొదలై కూలీలకు చేతినిండా పనులు దొరికే వి తుంగభద్ర డ్యాం గేట్ల మరమ్మతు పేరుతో ఎల్ ఎల్ సి కెనాల్ కు నీటిని నిలిపివేయడం వల్ల పొలాలు బిల్లుకు మారాయి దీంతో ఉపాధి లేక ఉన్న ఊరు వదిలి సుదూర ప్రాంతాలైన గుంటూరు విజయవాడ హైదరాబాద్ బెంగళూరు మహారాష్ట్ర తమిళనాడు వంటి ప్రాంతాలకు వలస కూలీలుగా వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పిల్లలు చదువులు వృద్ధుల సంరక్షణ చూసేందుకు కూడా అవకాశం లేదని వలస వెళ్లకపోతే తిండి కూడా దొరకని పరిస్థితి ఉందని వ్యక్తం చేశారు ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని సవరించి పెద్ద పిడుగు వేసింది అని వ్యవసాయ కూలీల సంఘం నేతలు వాపోతున్నారు గత సంవత్సరం ఉపాధి హామీ పథకంలో రావలసిన డబ్బులు ఇంతవరకు కూలీలకు ఇవ్వలేదని ఇప్పుడు కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం 40 నిధులను ఈ పథకానికి సమకూర్చాలని కొత్తగా ప్రవేశపెట్టిన చట్టంలో ఉందని 10 శాతం నిధులే సమకూర్చలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని వారు అన్నారు అంతేగాక ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ప్రాంతాల్లో మాత్రమే ఉపాధి హామీ పథకం అమలు చేయాలని నిబంధన ఉండడంతో వ్యవసాయ కూలీలందరికీ పని దొరకడం కష్టమైపోతుందని వారు అన్నారు. ఈ కొత్త చట్టం అమల్లోకి వస్తే వ్యవసాయ కూలీలు దుబ్బర పరిస్థితులు ఎదుర్కొంటారని వలసలు ఆపి ఆయా ప్రాంతాల్లో ఉపాధి హామీ ద్వారా వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు కుంటి సాకులతో ఎంజి నరేగా ను నిర్వీర్యం చేయడం దుర్మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం నేతలు అంటున్నారు.

# పోక్సోకేసులో ముద్దాయికి.. 20 సంవత్సరాలు జైలు శిక్ష

(మొదటి పేజీ తరువాయి ) : గర్భవతి అయిన విషయానిన ఏవరికైనా చెబితే చంపేస్తానని బెదిరిస్తు నిరంతరం ఆమెను భయపెట్టాడు. సదరు విషయం మీద ముద్దాయిపై సబ్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ కేసు నమోదుచేయడం జరిగింది. ఈకేసును అప్పటి పాణ్యం సిఐ జి గంగనాథ్ బాబు విచారణ చేసి చార్జ్‌షీట్ దాఖల చేశారు. అనంతరం సదరు ముద్దాయి ఈకేసులో బెయిల్‌మీద విడుదల అయ్యాక 2021లో కోర్టుకు హాజరుకానందున కోర్టువారు నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీచేశారు. 2021 నుండి పోలీస్‌వారికి దొరక్కుండా ఉండడంతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎం జావళి ఆలోచ్నస్ ఐపిఎస్ సూచనలతో పోక్సో కేసు అయినందున పాణ్యం సిఐ, ఎస్ఐలతో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి తప్పించుకు తిరుగుతున్న పటాన్ రహ్మతుల్లా ఖాన్‌ను సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ప్రత్యేక బృందంతో కలిసి 06/10/2025న కర్నాటక రాష్ట్ర గుల్బార్గా నందు అరెస్టుచేసి సదరు ముద్దాయిని కర్నూలు పోక్సో కోర్టు నందు పెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యును అమలుచేసి హాజరు పరచగా పోక్సోకోర్టు న్యాయమూర్తి రాజశ్రీ ఏ రాజేంద్రబాబు విచారణ జరపగా నేరం రుజువు కావడంతో ముద్దా

# విద్యార్థి దశలోనే సాహిత్యం పై ఆసక్తి పెంచుకోవాలి

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు సీటీ, జనవరి 8, ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక బి క్యాంప్ నందు ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నందు 21వ శతాబ్దం మహిళ సాహిత్యం సమాలోచన అన్న అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరాల వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతుందన్నారు. సాహిత్యం, కళలు మన సంస్కృతి సంప్రదాయంలో భాగమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వీటి పట్ల ఆసక్తిని పెంచుకుంటూ, దురలవాటుకు లోను కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమాజంలో యువత మరి సున్నిత మనస్కులుగా మారుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి చిన్న విషయానికి కూడా విడాకులు తీసుకునే సంస్కృతి పెరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కొత్తగా పెళ్లైన వారు ఒకరి మీద ఒకరు ఆధిపత్య ధోరణితో కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకునే విధంగా ముందుకు పోతే జీవితం సాఫీగా కొనసాగుతుందని టీజీ తెలిపారు. అలాగే విద్యార్థులు సామాన్య విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా నేర్చుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టీజీ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల యువతకు మంచి మంచి అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి తమ ఎంతగానో కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా తాము కాపాడి కాలేజీ నిర్మాణానికి సహకరించినట్టు ఆయన తెలిపారు. కాలేజీలో విద్యార్థులు సిబ్బంది త్రాగునీటి అవసరాలకి మినరల్ వాటర్ ప్లాంటను ఏర్పాటు చేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి చంద్రశేఖర్ కల్కూర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలను సాధించాలి

**ప్యాపిలి, జనవరి 8, ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను సాధించాలని వైసీపీ యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి అభిమానులు బొకేలు, పూలదండలకు బదులుగా ఇచ్చిన నోట్ పుస్తకాలు, పెన్నులు, బెడ్ షీట్లను గురువారం స్థానిక కేజీబీవి పాఠశాల విద్యార్థినీలకు, హాస్టల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే వారు విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా పుస్తకాలు, పెన్నులు వంటి వాటిని తీసుకొని రావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు కస్టపడి కాకుండ ఇష్టపడి చదవాలని కోరారు. అంతకు మునుపు దివంగత ఎమ్మెల్యే రావు బహదూర్ బుగ్గన శేషారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, రాజా మురళీ కృష్ణ, శ్రీనివాసరెడ్డి, దివాకర్ రెడ్డి, ప్రేమసాగర్ రెడ్డి, బి.పెద్దయ్య, బాలాంజనేయులు, పీ.రమేష్, వెంకటరంగయ్య, రామ్మూర్తి, మస్తాన్ ఖాన్, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, సుంకయ్య, కృష్ణారెడ్డి, కొండయ్య, బొర్రా మల్లిఖార్జునరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, బషీర్, బోరెడ్డి రఘు, విఘ్నేశ్వరరెడ్డి, కమతం పుల్లారెడ్డి, ప్రకాష్ రెడ్డి, మహీధర రెడ్డి,కలచట్ల నాగరాజు పాల్గొన్నారు.

## తెలుగువారి సంప్రదాయ క్రీడల్లో ప్రతిఒక్కరూ పాల్గొనండి

**: శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**ఆత్మకూరు, జనవరి 8, ప్రభాతవార్త :** ఈనెల 11,12 వ తేదీల్లో ఆత్మకూర్ కేవీకే స్టేడియం లో సంక్రాంతి సంబరాల సాంప్రదాయ వేడుకలను జిల్లా స్థాయిలో క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కరపత్రలు ఆవిష్కరించారు. క్రీడల్లో పాల్గొని గెలుపొందిన ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. స్తానిక స్టేడియంలో నంద్యాల జిల్లా స్థాయిలో ముగ్గుల పోటీలు,తొక్కుడు బిళ్ళ, కర్రసాము,స్కిప్పింగ్, ఏడు పెంకుల ఆట,గాలి పటాల ఎగుర వేయుట, తాడు లాగుడు ఆట నిర్వహిస్తున్నాము. కావున రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేవీకే స్టేడియం లలో నిర్వహిస్తున్నారన్నారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, స్టేడియం ఖోఖో కోచ్ మెహబూబ్, తెలుగుయువత నాయకులు రేణుక ప్రసాద్, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు ఉమా దేవి,ఆత్మకూర్ పట్టణ ఉపాధ్యక్షురాలు శిరీష, ఆత్మకూర్ మహిళా మైనారిటీ నాయకురాలు మూర్తుజా బీ పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**దేవనకొండ, జనవరి 08, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో పంచాయతీ పన్నులు వసూలు చేసే పేపర్ మహబూబ్‌బాషా భార్య ఆస్పరి ముంతాజ బేగం(55) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెర్నెకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ గురువారం బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సర్పంచ్ అందించారు. మాజీ ఎంపీటీసీ కురువ ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర, వైసీపీ నాయకులు డబల్ మాబు, లింగన్న, ఏసేపు ఉసేని, నాగన్న, చంటి, మాలిక్‌బాషా నివాళులు అర్పించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**హాలహర్వి, జనవరి 08, ప్రభాతవార్త;** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మి గురువారం విలేకరులకు తెలిపారు. ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధి, రోడ్లు అభివృద్ధి, తాగునీరు, విద్య, వైద్యం తదితర సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెపాపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని ఆమె తెలిపారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాను

**: రాష్ట్ర వైఎస్సార్సీపీ లీగల్ సెక్రటరీ జీవన్‌సింగ్ : మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసిన జీవన్‌సింగ్**

**ఆదోనిలీగల్, జనవరి 08, ప్రభాతవార్త;** పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాష్ట్ర వైఎస్సార్సీపీ లీగల్ సెక్రటరీగా ఎన్నికైన ఆదోని న్యాయవాది ఎల్.కె.జీవన్‌సింగ్ అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని ఆయన కలిసి పూలమాలలు వేసి సన్మానించారు. జీవన్‌సింగ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి కృషితో ఈ పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. తనను వైఎస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సాహం అందించిన మాజీ సాయిప్రసాద్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని గౌరవిస్తూ పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాల సాధనలో నిబద్ధతో, అంకితభావంతో పని చేస్తానని చెప్పారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని, వైసీపీ కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెడితే సహించేది లేదని జీవన్‌సింగ్ స్పష్టం చేశారు.

**– జీవన్‌సింగ్‌ను సన్మానించిన న్యాయవాదులు**

రాష్ట్ర లీగల్ సెక్రటరీగా ఎన్నికైన ఆదోని న్యాయవాది జీవన్‌సింగ్‌ను ఆదోని న్యాయవాదులు తబ్రేజ్, నాసీర్, సీనియర్ న్యాయవాదులు వై.ఆర్.మల్లికార్జున, దేవరాజు, విరుపాక్షిరెడ్డి, వెంకటేష్, జూనియర్ న్యాయవాదులు హుసేన్‌సాని, శ్రీధర్‌సింగ్, ఎల్.కె.మనోజ్‌సింగ్ శుభాకాంక్షలు తెలిపి శాలువా వేసి సన్మానించారు. జీవన్‌సింగ్ సేవలను గుర్తు చేశారు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

**మంత్రాలయం, జనవరి 08, ప్రభాతవార్త;** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి ఎస్ఎంకేవీ హైస్కూల్‌లో గురువారం ముగ్గుల పోటీలు జరిగాయి. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఆంధ్రుల విశేష పర్వదినమైన సంక్రాంతి పండగ సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో ఉపాధ్యాయురాళ్లు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. సంక్రాంతి పండగ విశిష్టతను తెలియజేశారు. అందరూ భక్తిశ్రద్ధలతో పండగను జరుపుకోవాలన్నారు.

## చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**– వంద రోజుల యాక్షన్ ప్లాన్ ప్రత్యేకాధికారి రంగస్వామి**

**మంత్రాలయం, జనవరి 08, ప్రభాతవార్త;** విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వంద రోజుల యాక్షన్ ప్లాన్ అధికారులు, పంచాయతీరాజ్ డీఈ, ఏఈలు రంగస్వామి, మల్లయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని సుంకేశ్వరి, పరమాన్‌దొడ్డి, మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేశారు. పదో తరగతి విద్యార్థులు కష్టంకాకుండా ఇష్టంగా చదవాలన్నారు. మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధించాలని కోరారు. హెచ్ఎంలు ఖాదర్‌బాషా, భోజరాజు, లక్ష్మికాంత్, రామాంజినేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ రవీంద్రభారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గడివేముల, జనవరి 08, ప్రభాతవార్త;** స్థానిక శ్రీ రవీంద్రభారతి పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. విభాగాలవారీగా విద్యార్థినీలు వేసిన రంగవల్లిలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. సంప్రదాయ కళల ప్రదర్శనతో పాటు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. అంతరించిపోతున్న కళలను, మన సంస్కృతిని విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ సంబరాలు నిర్వహించినట్లు యాజమాన్యం వారు తెలిపారు. రంగవల్లిలు, విభాగంలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు పతంగులని ఎగిరేయడం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సుబ్బరాయుడు, రాఘవేంద్ర, పాఠశాల హెచ్ఎం వంశీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు పోలీసుల సేవలను వినియోగించుకోవాలి

**గడివేముల, జనవరి 08, ప్రభాతవార్త;** విద్యార్థినీలు పోలీసుల సేవలను వినియోగించుకోవాలని హెడ్‌కానిస్టేబుళ్లు ప్రసాద్ వెంకటేశ్వర్లు, రఫీ అన్నారు. గురువారం మండలకేంద్రమైన గడివేముల లోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు శక్తియాప్ గురించి తెలియజేశారు. పోలీసుల సేవలను తెలియజేశారు. బాల్యవివాహాల నిర్మూలపై అవగాహన కల్పించారు. ఆపద సమయాల్లో విద్యార్థినీలు ఉంటే శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థినీలు హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు.

## లేబర్ కాలనీకి రోడ్డు వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**ఆదోనిటౌన్, జనవరి 08, ప్రభాతవార్త;** పట్టణంలోని లేబర్ కాలనీకి రోడ్డు వేయాలని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, బీజేపీ మహిళ అధ్యక్షురాలు ఉషారాణి గురువారం మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఆర్ లేబర్ కాలనీకి రోడ్డు వసతి లేక కాలనీవాసులకు, హైస్కూల్ ఎలిమెంటరీ స్కూళ్లకు రోజూ దాదాపు వెయ్యి మంది వరకు ప్రయాణం చేస్తారన్నారు. అంత రద్దీ ఉన్న ఆలూరు హైవే రోడ్డు నుంచి లేబర్ కాలనీకి వెళ్లే అప్రోచ్ రోడ్డు సరిగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, వికలాంగులు నడవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే రైలే్వ బియ్యం గోడౌన్ నుంచి మార్కెట్‌యార్డు గోడౌన్‌కి బియ్యం తరలించే వాహనాలు వందల సంఖ్యలో తిరుగుతున్నాయని, అందువల్ల రంఎడు పెద్ద వంకల మధ్యలో ఉన్న రోడ్డుకి ఇరువైపులా ప్రహారీగోడ లేకపోవడంతో స్కూల్ విద్యార్థుల సైకిళ్లు అదుపు తప్పి వంకలోకి పడిపోతున్నారన్నారు. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఈ విషయం రోడ్లు భవనాల శాఖ పరిధిలోకి వస్తుందని, తప్పకుండా మున్సిపాలిటీ తరపున రోడ్లు భవనాల శాఖ వారికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. 31వ వార్డు కౌన్సిలర్ గొల్ల పద్మావతి, పట్టణ బీజేపీ మహిళా కార్యదర్శి వినీతాగుప్త పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం

**– హెచ్ఎంలు చంద్రపాల్, సునీత, ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లిఫ్**

**ఆదోనిటౌన్, జనవరి 08, ప్రభాతవార్త;** విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని హెచ్ఎంలు చంద్రపాల్, సునీత, ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లిఫ్ పేర్కొన్నారు. ఆదోని ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో మాలపల్లిలో జరుగుతున్న జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక శిబిరం నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం రెండు ప్రైమరీ స్కూల్‌ల హెచ్ఎంల ఆధ్వర్యంలో బాలికల వివాహం, బాల కార్మిక వ్యవస్థ, బాలికల చదువు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పిల్లలు బడికి, పెద్దలు పనికి, ఆడ పిల్ల చదువు అవనికి వెలుగు, ఈరోజు చదువు రేపటికి వెలుగు, వయసులేని వివాహం వద్దే వద్దు, బాల్య వివాహారం నేరం, ఆపుదాం మనం అందరం వంటి నినాదాలతో మాలపల్లి గ్రామస్తులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాల పరిశీలన

**మంత్రాలయం, జనవరి 8, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్ల నిర్మాణాలను పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య గురువారం పరిశీలన చేశారు. గ్రామంలోని అల్లి వీరేష్ ఇంటి నుంచి రాజన్నస్వామి ఇంటి వరకు వేస్తున్న రోడ్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించాలన్నారు.

## తల్లిదండ్రులు మందలించడంతో..

**– ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కుమారుడు**

**గోనెగండ్ల, జనవరి 8, ప్రభాతవార్త :** రోజు అల్లరి చిల్లరిగా తిరుగుతున్నావు పని పాట లేదా.. పని చేసుకొని బతకాలి ఈలా అయితే నీ జీవితం ఎట్లా బతుకుతావు .నీతోటి పిల్లలు పనులు చేసుకొని ఎట్లా బతుకుతున్నారు.చూడటం లేదా నీవు ఎలా ఉన్నావు.ఏపని చేస్తున్నావు అంటు తల్లిదండ్రులు మందలించడంతో కుమారుడు ఎరుకలి వీరేంద్ర(19) ఆవేశానికి లోనై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన గోనెగండ్లలో చోటుచేసుకుంది.పోలీసులు,మృతుని బంధువులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గోనెగండ్లకు చెందిన ఎరుకలి రంగముని,దేవిలకు ఇద్దరు కుమారులు,ఒక కుతూరు ఉన్నారు.వీరు అల్యూమినియం సామాన్ల వ్యాపారం చేసుకొని జీవనం సాగించేవారు.అయితే పెద్ద కుమారుడు సతీష్‌కు వివాహం అయింది.చిన్న కుమారుడు వీరేంద్ర వ్యాపారంకు గాను వ్యవసాయ పనులకు గాను వెళ్లేవాడు కాదు.పనిపాటు లేకుండా తిరిగేవాడు.అయితే బుధవారం రాత్రి వీరేంద్ర తన స్నేహితులతో కలిసి మద్యం సేవించి ఇంటి వచ్చాడు.దీంతో తల్లిదండ్రులు దేవిలు కోపంతో వీరేంద్రను మందలించారు.దీంతో అగ్రహంతో తల్లిదండ్రులు ఇంట్లో పడుకో ఉండాడంతో తన అన్న సతీష్ ఇంటికి వెళ్లి అక్కడ పడుకున్నాడు.అయితే గురువారం తెల్లవారుజామున ఇంట్లో అందరు గాఢనిద్రలో ఉండగా ఇంటిపై కప్పు ఇసుప కొక్కికి తాడు తగిలించి మెడకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.దీన్ని ఉదయం గమనించిన మృతుని అన్న సతీష్ కుటుంబసభ్యులకు తెలిపారు.మృతుని అన్న సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.శవపరీక్ష నిమిత్తం వీరేంద్ర మృతదేహంను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

## కోడిగ్రుడ్డు పరిమాణం పెంచేలా చర్యలు తీసుకోవాలి-బిజెపి

**వెల్దుర్తి, జనవరి 8, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విదా ర్థినీ, విద్యార్థులకు, చిన్నారులకు అందించే కోడిగ్రుడ్లు 50 గ్రాముల (పరిమాణం)కు తక్కువ కాకుండా ఆ పరిమాణం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎస్సి.ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ రాష్ట్ర కమిటీ మెంబర్, కర్నూలు జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి బొందెపల్లె మాలతి అధికారులకు సూచించారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలను ఆమె బిజెపి మహిళామోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు వెంకటసుజాత,వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షురాలు ఉప్పరిశాంతితో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.రిజిష్టర్‌లో ఉన్న పిల్లల సంఖ్యకు వారు చెప్పిన మాటలకు పొంతన లేకపోవడం గమనించామని వారు అన్నారు.ఇదే పాఠశాలలో ఏపి ఫుడ్‌కమీషన్ సభ్యులు నిన్న చేసిన తనిఖీలో కోడిగ్రుడ్లు దాదాపు 1400కు పైగా తక్కువ ఉండడం బయటపడడం అందరికి తెలిసిందేనన్నారు.విద్యార్థులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆహారంలో అక్రమాలు జరిగితే తాము చూస్తు ఊరుకోమన్నారు.అనంతరం వారు వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంను సందర్శించి సిడిపిఓ లూక్‌ను కలిశారు.సిడిపిఓతో వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే కోడిగ్రుడ్లు చిన్నవిగా ఉండడం తమ దృష్టికి వచ్చిందన్నారు.నిబంధనల మేరకు చిన్నారులకు పోషకాహారాలలో ఒకటైన కోడిగ్రుడ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. తాము గమనించిన ఈ విషయాలను జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షురాలు ఉప్పరి శాంతి, ఓబిసిమోర్చా కార్యదర్శి చిన్నబాబు,మండల కమిటీ సభ్యులు బాలమ్మ,మద్దమ్మ పాల్గొన్నారు.

## వెల్దుర్తి బిసి బాలికల వసతిగృహా సంక్షేమ అధికారిణికి సన్మానం

**– అమ్మనాన్నకు ప్రేమతో వ్యాసరచనపోటీలు నిర్వహణ,విజేతలకు బహుమతులు ప్రధానం**

**వెల్దుర్తి, జనవరి 8, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని బిసి బాలికల వసతిగృహంలో విద్యార్థినీల క్షేమంకై అహర్నిశలు పాటుపడుతున్న వసతిగృహా సంక్షేమఅధికారిణి గిరిజాదేవిని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరి సింహా నాయుడు ఆధ్వర్యంలో గురువారం వసతిగృహంలో విదా ర్థినీలు, సొసైటీ సభ్యులతో కలిసి శాలువ, పూలమాలలతో సన్మానించారు. ముందుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హిందీ పండిట్ స్వయంప్రభ మనుమరాలు,ఆధ్యాత్మికవేత్త నాగేంద్రప్రసాద్,విద్యాప్రవీణల కుమార్తె వైద్యవిద్యార్థినీ సుధీక్ష ప్రవర కొరపోలు పుట్టినరోజును పురస్కరించుకొని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు అమ్మనాన్నకు ప్రేమతో అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి,విజేతలకు సంక్షేమ అధికారిణి గిరిజాదేవి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.పలుసేవా కార్యక్రమాలు సైతం చేశారు.ఈ సందర్భంగా గిరిజాదేవి మాట్లాడుతూ మంచి అంశంపై విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడును అభినందిస్తున్నామన్నారు.అనంతరం నారాయణరెడ్డి నగర్‌లో నివాసముంటున్న నిరుపేదలకు బియ్యం,నిత్యవసరవస్తువులు అందించారు.మూగజీవాలకు పండ్లు తినిపించారు.బ్రహ్మగుండం సమీపంలోని ఆంజనేయసా ్వమి ఆలయ నిర్వాహకురాలు మాధవమ్మకు కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, సొసైటీ సభ్యులు రామానాయుడు, చెంచయ్య, ఖాదర్‌బాష, నర్సప్ప, లాలు, ఆటోరామక్రిష్ణ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌కు విద్యార్థి ఎంపిక

**గోనెగండ్ల, జనవరి 8, ప్రభాతవార్త :** అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌కు గోనెగండ్లలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలకు చెందిన రాజేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ హాజీ మలాంగ్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ ఇంటర్ కొలిగేట్ టోర్నమెంట్‌లో బాగంగా ఉస్మానియా కళాశాల యందు జరిగిన బాడ్మింటన్ టోర్నమెంట్‌లో రాజేష్ ప్రతిభ కనపరచి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యాడన్నారు.ఈనెల 14న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ భారతీ దాసన్ యూనివర్సిటీ తిరుచురాపల్లిలో జరుగుతుందన్నారు.ఆ పోటీలక

# రెవెన్యూ సమస్యలకు త్వరగా పరిష్కారం

: పెండింగ్ భూ అర్జీలపై ప్రత్యేక దృష్టి
: రెవెన్యూ క్లినిక్, స్పెషల్ క్యాంప్ అర్జీలను వేగంగా పరిష్కరించాలి
: అవకతవకలపై కఠిన చర్యలు తప్పవు

కర్నూలు, జనవరి 08, ప్రభాతవార్త : అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన, నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు డివిజన్ పరిధిలో రెవెన్యూ క్లినిక్‌లు, రెవెన్యూ స్పెషల్ క్యాంపుల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం, ఇనాం భూములు, చుక్కల భూములు, రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర శాఖలతో పోలిస్తే రెవెన్యూ శాఖకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు, చిన్న సాంకేతిక కారణాలతో రిజిస్టర్ అయిన భూములు ఇనాం భూములుగా నమోదవడం, నిషేధిత జాబితా (22ఏ)లో పొరపాటున చేర్చబడటం వంటి సమస్యలు జిల్లాలో అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. వీటి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల పిల్లల చదువులు, వివాహాలు వంటి కుటుంబ అవసరాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ క్లినిక్‌లు, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నెలరోజుల్లో అర్జీలను పరిష్కరించి ప్రజలు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ దృష్ట్యా మ్యుటేషన్ వంటి సేవలలో విఆర్‌ఓలు ముందస్తు



నోటీసులు ఇవ్వకపోవడం, ఫీల్డ్ విజిట్ లేకుండా ఎంక్వైరీ క్లోజ్ చేయడం, నివేదికలు ఇవ్వకపోవడం, అక్రమ వసూళ్ల ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇవి నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్‌లు, స్పెషల్ క్యాంపుల ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి ప్రజలకు న్యాయమైన సేవలు అందించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం అర్జీల వెరిఫికేషన్‌పై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కర్నూలు డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో ప్రజలను మోసం చేసిన జగన్

: ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వరరెడ్డి

కర్నూలు హాస్పటల్ జనవరి 8 ప్రభాతవార్త : రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతో రాయలసీమ ప్రజలను మభ్యపెట్టి భారీ అవినీతికి పాల్పడ్డ అసలైన ద్రోహి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు విషయంలో నిజాలు బయటపెట్టినందుకే వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర బొండిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్‌సింగ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. సంగమేశ్వరం వద్ద నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టాలని జగన్

ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే ఈ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సీడబ్ల్యూసీ అఫెక్స్ కౌన్సిల్ అనుమతులు ఏవీ లేవని తెలిపారు. దీనిపై ఎన్‌జీటీ ఆదేశాలతో 2020 లోనే పనులు నిలిచిపోయాయని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో నామమాత్రపు పనుల పేరుతో సుమారు రూ.881 కోట్ల మేరకు అవినీతి జరిగిందని, అయినప్పటికీ 80 శాతం పనులు పూర్తయ్యాయంటూ సాక్షి చానల్ ద్వారా తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి హంద్రీనీవా కాలువ విస్తరణకు రూ.3970 కోట్ల నిధులు కేటాయించి కుప్పం వరకు నీటిని అందించారని గుర్తు చేశారు. రాయలసీమ వాడినని చెప్పుకునే జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారని బి.వి. జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు త్వరలో భవన నిర్మాణం

: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు సీటీ, జనవరి 8 ప్రభాతవార్త : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి కొరకు త్వరలోనే భవన నిర్మాణాన్ని చేపడతామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు. స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఆవరణంలో ఈరోజు తలసీమియా సెంటర్ ను ఈరోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి ఒక భయంకరమైన వ్యాధి అని, ఈ వ్యాధి బారిన పడ్డవారు ప్రతి నెల రక్తమార్పిడి చేయించుకోవాల్సి వస్తుందని, అలా చేయని పక్షంలో వారు మరణించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి తలసీమియా వ్యాధిగ్రస్తులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ప్రాణాలు నిలుపుకోవాల్సి వస్తుందన్నారు. అటువంటి వారి కొరకు కర్నూలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అవసరమైన రక్తాన్ని ఇచ్చి ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు బ్లడ్ బ్యాంకు ప్రథమ స్థానంలో ఉండి ఎంతో మందికి ప్రాణాపాయ స్థితిలో రక్తం అందించిందన్నారు. అటువంటి బ్లడ్ బ్యాంక్ నిర్మాణంలో కూడా కొంతమంది వ్యక్తులు రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించారని టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసే సంస్థలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి బాధితుల అవసరాలు తీర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడి సమయంలో ఆసుపత్రులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి బ్లడ్ బ్యాంకు ప్రాంగణంలోనే భవనాన్ని నిర్మించి, వారికి అవసరమైన సదుపాయాలని కనిపిస్తావని టీజీ తెలిపారు. కోటి రూపాయలు దాకా ఖర్చు అయ్యే ఈ భవన నిర్మాణానికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని టీజీ వెంకటేష్ హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కర్, శ్రీనివాసులు, బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా..

మహానంది, జనవరి 8, ప్రభాతవార్తః ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ తెలతెల్లవారకముందే ప్రజలకు వార్తల రూపంలో సమాచారాన్ని అందిస్తు ప్రజల మనసులో ఎన్నోఏళ్లగా స్థిరస్థాయిగా నిలిచిన వార్త దినపత్రిక క్యాలెండర్‌ను గురువారం శ్రీశైల నియోజకవర్గ మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, వేదపండితులు రవిశంకర్ అవధాని, ఎస్ఐ రాంమోహన్‌రెడ్డిలు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తు ప్రజలకు మరింత చేరువకావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మహానంది దేవస్థానం ఏఈ శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, మహేష్‌లు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద దొంగలతో జాగ్రత్త

పత్తికొండ రూరల్ జనవరి 8 ప్రభాతవార్త : బ్యాంకు లకు వచ్చే ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పత్తికొండ పట్టణంలో ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని బ్యాంకుల వద్ద దొంగలున్నారు జాగ్రత్త అనే సారాంశంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు డిఎస్పీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. బ్యాంకుల వద్దకు వచ్చే ప్రజలు తమ నగదు, విలువైన ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ టౌన్ సిఐ జయన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసికెనాల్‌లో మహిళా మృతదేహం లభ్యం

పాములపాడు, జనవరి 8, ప్రభాతవార్తః పాములపాడు మండలం రుద్రవరం గ్రామ సమీపంలోని కెసికెనాల్‌లో మృతదేహం లభ్యమయింది. పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన ఎస్ నిరంజనమ్మ (70) గత కొంతకాలం నుండి మోకాళ్ళ నొప్పులు, పంటినొప్పి అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 6 చెల్లెలి వద్దకు వెళ్తానని ఇంట్లో చెప్పి తరిగోపుల గ్రామానికి వెళ్లెమార్గ మధ్యలో జీవితంపై విరక్తిచెందిన కెసికెనాల్‌లో దూకిందని అప్పటి నుండి వారి బంధువులు గాలించారు. రుద్రవరం గ్రామ సమీపంలో నిరంజనమ్మ మృతదేహం లభ్యం కావడంతో రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మధ్యాహ్నంభోజనపథకంలో మెనుపాటించని నిర్వాహకులపై.. ఆగ్రహం

– రాష్ట్ర పుడ్‌కమీషన్ సబ్యులు మెమోజారీకి విద్యాశాఖాధికారికి ఆదేశం

పగిడ్యాల, జవనవరి 8,ప్రభాతవార్త : నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలను గురువారం రాష్ట్ర పుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్నంభోజన పథకం పరిశీలించారు. గుండ్లు ఎందుకు తక్కువగా ఉన్నాయి, ఎగ్గుకర్రి తయారు చేసేటప్పుడు ఎంత నూనెవేశారు.2 లీటర్ల నూనెవెయ్యవలసివుంది, అయితే లీటరు నూనెమాత్రం వేస్తారా ఎగ్గుకర్రిలో పప్పులపొడివేస్తారా మెను పాటించడం లేదా అనీ రాష్ట్రపుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులకు మెమో జారీ చేయాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్‌కు అదేశించారు. అనంతరం పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లిన లక్ష్మిరెడ్డికి ముఖద్వారం వద్ద విద్యార్థినీలు ఘనస్వాగతం పలికారు. పాఠశాలను పరిశీలించిన ఆయన స్టోర్ రూమును వంటగది మధ్యాహ్నం భోజనం విద్యార్థినీల కోసం

తయారు చేసిన వంటలను పరిశీలించారు. అన్నం బాగాలేదనీ పలుకు వుందనీ, ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకూరు బదులు గోంగూరు పప్పుచేస్తారా విజిటబుల్‌లో వంకాయ వేస్తారా నూనెకూడా వేయకుండా తయారు చేస్తారా అనీ అసహనం వ్యక్తం చేశారు. మీఇంట్లో అయితే ఇలా మీపిల్లలకు వండి పెడతారా మీకు బాధ్యతలేదా, గతంలో ఇవ్వాల్సిన గుండ్లు ఇప్పుడు ఎందుకు ఇచ్చారు రెండు లీటర్ల నూనె వేయ్యాల్సింది పోయి 1లీటరు మాత్రమే వేస్తారా కర్రిలో మసాల, కొబ్బెరవేయకుండా పప్పుల పొడివేసి సరిపెట్టుకుంటారా మెను ఎందుకు పాటించ దంలేదనీ రాష్ట్రపుడ్ కమీషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి మండి పడ్డారు. నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు వుంటాయనీ హెచ్చరించారు. రాష్ట్రపుడ్ కమీషన్ సభ్యులు వెంట నంద్యాల జిల్లా పుడ్:సేఫ్టీ అధికారి నాగరాజు, డోన్ డిప్యూటీ డిఈఓ వెంకట్రామిరెడ్డి, మధ్యాహ్నం భోజన పథకం సహాయ సంచాలకులు చౌడేశ్వరి, అలెస్కో కో-ఆర్డినేటన్ జగన్మోహన్‌రెడ్డి, డిసిఓ శ్రీదేవి, నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు, పగిడ్యాల మండల విద్యా శాఖాధికారి పి.సుభాన్, పగిడ్యాల డిప్యూటీ తహ శీల్దార్ మురళీ, లక్ష్మాపురం బాలికల గురుకుల పాఠ శాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, జూపాడుబంగ్లా గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌శాస్త్రి, నందికొట్కూరు సిడిపిఓ మంగవల్లి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ,

# రాంపురం రెడ్డి సోదరులకు కృతజ్ఞుడై.. ఉంటాను

: న్యాయవాది ఎంకే గుర్రాజు రావు

మంత్రాలయం టౌన్ , జవనవరి 8, ప్రభాతవార్త : నియోజకవర్గమైన మంత్రాలయం పరిధిలో గల మాలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఎం కే గురురాజురావు గురువారం ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నేను చేసిన నిరంతర సేవలు, ముఖ్యంగా న్యాయ విభాగంలో పార్టీకి సంబంధించిన అంశాలపై అంకితభావంతో కృషి చేసిన ఫలితంగా, ఈరోజు రాష్ట్ర స్థాయిలో న్యాయ విభాగంలో సంయుక్త కార్యదర్శిగా నాకు స్థానం కల్పించడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. ఆయన అన్నారు. అలాగే పశ్చిమ ప్రాంతానికి చెందిన, మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా నాకు రాష్ట్ర స్థాయిలో ఈ అవకాశం కల్పించిన గౌరవనీయులైన పెద్దలు పూజ్యులు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి గారు, నాలుగు సార్లు హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే శ్రీ వై. బాలనాగిరెడ్డి వైస్సార్సీపీ నేత కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డిగారికి, వై. ధరణి రెడ్డి గారి కి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు వారు తెలియజేశారు. అంతే కాకుండాఎల్లప్పుడూ నన్ను వెన్నంటి నిలిచి ప్రోత్సహించిన పార్టీ పెద్దలకు, సీనియర్ నాయకులకు, మిత్రులకు, బంధువులకు మరియు పార్టీ కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలా ఉండగావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నాటి నుంచి నేటివరకు ఎలాంటి వ్యక్తిగత ఆశలు లేకుండా, నిస్వార్థంగా, క్రియాశీల రాజకీయాల్లో పాల్గొంటూ, న్యాయ విభాగంలో పార్టీకి సంబంధించిన అంశాల్లో నిరంతరం కృషి చేస్తూ, పార్టీ అభిప్రాయాలను మీడియా ద్వారా ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన నా సేవలను పార్టీ గుర్తించడం నాకు ఎంతో ఆనందదాయకమని వారన్నారు.ఇకపై కూడా పార్టీ

సిద్ధాంతాలకు కట్టుబడి, పెద్దల ఆశీర్వాదాలతో, కార్యకర్తల ప్రేమతో మరింత బాధ్యతాయుతంగా పార్టీ సేవలో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా వారు తెలిపారు. నమ్మకంతో నా మీద నమ్మకంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం బాధ్యత అప్పగించడం మరింత బాధ్యత పెరిగిందని వారు అన్నారు.

# వార్త క్యాలెండర్‌ని ఆవిష్కరించిన అమీలియో ఎండి

కర్నూలు హాస్పిటల్ జనవరి 8 ప్రభాతవార్త : కర్నూలు నగరంలోని ప్రముఖ అమీలియో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ చాపే 2026 నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్య సిబ్బంది పాల్గొని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ చాపే మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆధునిక వైద్య సదుపాయాలపై వివరించారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు 359 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, ఖరీదైన మందులను కూడా రోగులకు ఉచితంగా అందించినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె బైపాస్ సర్జరీలు సహా పలు శస్త్రచికిత్సలను ఉచితంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ నిర్ధారణ, గుండె, కంటి వైద్యం తదితర విభాగాల్లో అత్యాధునిక పరికరాలతో చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీలియో ఆసుపత్రికి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్ ( ఎన్ ఏ బి హెచ్) గుర్తింపు ఉందని, అనుభవజ్ఞులైన వైద్యులు క్లిష్టతరమైన కేసులను కూడా విజయవంతంగా చికిత్స చేస్తున్నారని తెలిపారు. కర్నూలుతో పాటు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ లక్ష్మీప్రసాద్ చాపే అన్నారు.

# విద్యార్థులను అభినందించిన మునిసిపల్ కమిషనర్..!

ఎమ్మిగనూరు క్రైం, జనవరి 08, ప్రభాతవార్త : వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూరని.. దోమ కాటుకు గురికాకుండా ఇన్స్టాగ్రామ్ లో ఎమ్మిగనూరు పట్టణంలోని లక్ష్మిపేట కాలనీ చిన్నారులు చేసిన చిన్న ప్రయత్నం రీల్ కు విశేష స్పందన లభించింది. ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు దోమ కాటుకు గురికాకుండా అవగాహన కల్పించిన దృశ్యానికి స్పందించిన మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆ చిన్నారులను తమ కార్యాలయానికి పిలిచి ప్రశంసించారు. మా తరం వారు కలుషితం లేని ప్రకృతిని చూశాం. కానీ నేటి పరిస్థితుల్లో భూమి,

నీరు, గాలి, చివరికి మనం తినే ఆహారం కూడా కలుషితమై ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు. మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉంది" అని విద్యార్థులకు సూచించారు. ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా శుభ్రత పాటించాలని పట్టణ ప్రజలకు సూచించారు. విద్యార్థులకు పెన్నులు, బాక్స్ లు అందచేసి అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి విడియోలు మరిన్ని తీసి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రోత్సాహం అందించారు.విద్యార్థులతో సమావేశమై వారి భవిష్యత్తు, చదువులు, సమస్యలు తెలుసుకుని వారితో మాట్లాడటం జరిగింది.

# సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ఆత్మకూరు జనవరి 8 ప్రభాతవార్త : పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వివిధ మండలాలకు చెందిన 79 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 38 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. గతంలోనూ రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రజలకు అందించామని.. ఇప్పుడు కూడా నెలలో రెండు పర్యాయాలు పేద ప్రజల వైద్య చికిత్సలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంలో లక్షలలో సహాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో

టిడిపి పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి. మండల అధ్యక్షుడు రవీంద్రబాబు మండల ప్రధాన కార్యదర్శి షేక్ నబి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ మోలేశ్వర్ రెడ్డి శశికళ క్రాంతి కుమార్ శివప్రసాద్ రెడ్డి మహిళా నాయకురాలు ఉమాదేవి శిరీష సరోజ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యాగంటిలో ప్రారంభమైన యాగంటి శివదీక్షలు

: దీక్ష స్వీకరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె జనవరి 8 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివదీక్ష మాలధారణ మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఉదయాన్నే దేవస్థానం వచ్చి శివదీక్ష స్వీకరించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలదీక్ష (41 రోజులు) పాటించి మహ శివరాత్రికి దీక్ష విరమిస్తారు. స్వతహాగా శివభక్తితత్పరాయణుడైన కాటసాని 1991లో తానే స్వయంగా యాగంటి శివమాల దీక్షను ప్రారంబించి అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది మాలధారణ చేపట్టి గత 35 ఏళ్లుగా ఈ దీక్షపాటిస్తూ వస్తున్నారు. అదేక్రమంలో బుధవారం ఉదయం కుటుంబసమేతంగా యాగంటి క్షేత్రానికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివదీక్ష చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులకు వైసీపీ యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి లకు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు.గర్భాలయంలో స్వామివారి పూజలు, మాలధారణ అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరాణలతో స్వామివారి ఆశీస్సులతో తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం ఆలయ సిబ్బంది, శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదానసత్రం ఉపాధ్యక్షులు యమ్ దస్తగిరి రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకుడు మహేశ శర్మ, దేవేంద్ర శర్మ, లోకనాథ శర్మ, రాఘవేంద్ర శర్మ సత్యనారాయణ శర్మ, కిషోర్ శర్మలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెంట్ లేనిదే పెట్రోల్ పట్టవద్దు

కొలిమిగుండ్ల, జనవరి 8, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ మైనర్‌లకు డ్రైవింగ్‌చేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు మరియు ట్రాక్టర్లు అధికలోడ్ వేసి డ్రైవింగ్ లైసెన్సు, ట్రాక్టర్ ఇన్సురెన్స్ లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్‌చేసేటప్పుడు మద్యం సేవించి డ్రైవింగ్‌చేసే వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. డ్రైవింగ్ లైసెన్సులేనిచో రూ.1000లు జరిమాన విదించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా హెల్మెంట్ లేకుండా కొలిమిగుండ్ల మండలంలోని బైక్‌మీద వెళ్లడానికి అవకాశం లేదని ప్రతిఒక్కరు హెల్మెంట్ ధరించి వారి కుటుంబాలను ప్రమాదాలబారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. మండలంలోని డిజిల్‌పంపుల యజమానులను హెల్మెంట్ లేకుండా పంపుల వద్ద పెట్రోలు కొట్టమని అడిగితే పట్టవద్దని బంకుల వద్ద ప్లేక్సిలు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసు సూచనలు పాటించాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

# జూపాడుబంగ్లా స్టేషన్ ను తనిఖీ చేసిన సి.ఐ.

జూపాడుబంగ్లా,జనవరి 8,ప్రభాతవార్త: నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్ ను రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం గురువారం తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా సి.ఐ. కేసులకు సంభధించిన రికార్డులను, ఇతర రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామాలలో పబ్లిక్ మీటింగ్‌లు ఏర్పాటు ఏసి రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మట్ వడకం, డ్రగ్స్ అవగాహన, ప్రతి రోజు వాహానల తనిఖీలు, ఓపెన్ డ్రింకింగ్,డ్రంక్ డ్రైవ్ కేసులను నమోదు అవగాహన కల్పించాల